క్లుప్తంగా

16న ఉచిత కంటి వైద్య శిబిరం

కొడంగల్: ఈనెల 16న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆప్థాల్మిక్ అసిస్టెంట్ హరినాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నట్లు వెల్లడించారు. కంటి సమస్యలు ఉన్నవారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే శిబిరంలో పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఆధార్‌కార్డు జిరాక్స్‌ను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.

కక్ష సాధింపుతోనే తప్పుకొంటున్నా..



ధారూరు: ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు, ఉద్యమ నాయకుడు పట్లోళ్ల బసప్ప శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికారాబాద్ ఎమ్మెల్యే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందుకే పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు బసప్ప పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెయ్య



బంట్వారం: బీఆర్‌ఎస్ కోట్‌పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్కల బందెయ్య నియమితులయ్యారు. ఆత్మీయ పలకరింపులో భాగంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి.. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెయ్యను నియమిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓగులపూర్ రాములు కొనసాగుతుండగా.. మరో ప్రెసిడెంట్‌ను ఎమ్మెల్యే నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఇద్దరు కలిసి కట్టుగా పని చేసి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

షాబాద్ సీఐ యాదయ్యగౌడ్



షాబాద్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని షాబాద్ సీఐ యాదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం పీఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. ఓటీపీ ఎవరు అడిగినా చెప్పవద్దన్నారు. బహుమతి లేదా లాటరీ వచ్చిందని మొదట కొంత మొత్తం డబ్బు చెల్లించాలని కోరితే.. ట్రాన్స్‌ఫర్ చేయవద్దన్నారు. బ్యాంక్ కేవీసీ అప్‌డేట్ కోసం ఎనీడెస్క్ యాప్ వేసుకోవాలని సూచిస్తే వాటిపై స్పందించవద్దన్నారు. ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు, మీరు సెలెక్ట్ అయ్యారని చెప్పి ముందుగా ఫార్మాలిటీస్ కోసం డబ్బులు కట్టాలని అడిగితే అది మోసమని తెలుసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో మీ డబ్బు పెట్టుబడిగా పెడితే తక్కువ సమయంలోనే రెండింతలు, మూడింతలు అవుతాయని చెబుతుండే వారిని నమ్మొద్దని చెప్పారు. అపరిచిత వ్యక్తులు పంపిన క్యూఆర్ స్కాన్ చేయడమంటే డబ్బులు మీ ఖాతాలో నుంచి పంపడం, అంతేగాని డబ్బులు మీ ఖాతాలోకి రావడం కాదన్నారు. ఫొటోలను వీడియోలను రికార్డ్ చేస్తారు వాటిని నగ్నంగా మార్ఫింగ్ చేసి మీ స్నేహితులకి, బంధువులకి పంపిస్తామని చెప్పి డబ్బులకోసం బెదిరిస్తారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలన్నారు.

మోసం చేసేందుకే శంకుస్థాపనలు

బీజేపీ మండల అధ్యక్షుడు

కేశంపేట: బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ఎన్నికల కోడ్ వస్తుందనే ఉద్దేశంతోనే గ్రామాల్లో శంకుస్థాపనలు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని సంగెం గ్రామంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పదేళ్లుగా పట్టించుకోని నాయకులు, ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పార్టీ గెలుపును ఆపలేరన్నారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, చందు, జంగయ్య, ఆంజనేయులు, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

'కమలం' గూటికి కాంగ్రెస్ శ్రేణులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం మల్కాపహాడ్, దేవులనాయక్ తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీజేపీలో చేరారని ఆ పార్టీ గిరిజన మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు విఠల్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారికి పార్టీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలపై విశ్వాసం కోల్పోయే బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని దోచిన ప్రభుత్వం



పరిగి: పథకాలను వివరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

- పథకాల పేరిట మభ్యపెడుతున్న బీఆర్‌ఎస్
- నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ చెలగాటం
- హస్తంతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం
- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు

పరిగి/ధారూరు/కుల్కచర్ల/బొంరాస్‌పేట: 'బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలను నిలువునా దోపిడీ చేసింది. లబ్ధిదారులకు కాకుండా.. గులాబీ నేతలకు ఉపయోగపడే స్కీంలు అమలులోకి తెచ్చింది. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని.. సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారు. జనానికి మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న ఆయన్ను.. గద్దె దించే రోజులు ఇంకా ఎంతో దూరంలో లేవు' అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హస్తం నేతలు పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు గ్యారంటీ పథకాల గురించి వివరించారు.

ధారూరులో..

కాంగ్రెస్.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని, బీఆర్‌ఎస్ ప్రభుత్వంలా చెప్పేదొకటి, చేసేదొకటి కాదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి ఆరోపించారు. ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా హస్తం నాయకులు గ్యారంటీ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలయ్యాయని విమర్శించారు. నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ చెలగాటం ఆడారని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర నిరాశలో ఉన్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అవినీతి వలనే గ్రూప్ 1 నుంచి 4 వరకు రద్దయ్యే పరిస్థితి నెలకొందన్నారు. రైతుబంధు ఆశ చూపి ఉచిత విత్తనాలు, సాగు పనిముట్ల రాయితీకి మంగళం పాడి, రైతులను మోసం చేసిందన్నారు. ఇందులో నాగారం సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు అనంతయ్య తదితరులు ఉన్నారు.

పరిగిలో..

కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలకు న్యాయం



ధారూరు: నాగారంలో గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి తదితరులు

జరిగిందని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వస్తుందని పీసీసీ సభ్యుడు రితిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. పరిగి మండలం నస్కల్ గ్రామంలో.. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డుల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి మాట్లాడారు. నేటికీ ఎక్కడ చూసినా కాంగ్రెస్ చేసిన అభివృద్ధే కనిపిస్తుందని, ప్రజలు హస్తం పార్టీ అధికారాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు తౌర్యనాయక్, నాయకులు శ్రీధర్, మాధవరెడ్డి, ఆనందం, రత్నం తదితరులు ఉన్నారు.

కుల్కచర్లలో..

అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికీ అమలు చేస్తామని ఆ పార్టీ నాయకులు చెప్పారు. ఇంటింటికీ కాంగ్రెస్‌లో భాగంగా కుల్కచర్ల మండల పరిధి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇందులో నాయకులు రాంచంద్రయ్య, రాంరెడ్డి, వెంకటేశ్, జావీద్, అంజి, యాదయ్య, కృష్ణయ్య, కేశవులు ఉన్నారు.

బొంరాస్‌పేటలో..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 'ఆరు గ్యారంటీ కార్డులు' సాధ్యమని కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్ అన్నారు. బొంరాస్‌పేట మండలం ఏర్పుమళ్లలో ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ ప్రకటించిన పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఇందులో పార్టీ మండల నాయకులు అంజిల్‌రెడ్డి, జయకృష్ణ, నర్సింహులు నాయుడు, రాజేశ్‌రెడ్డి, మల్లేశ్, కిష్టప్ప, కార్యకర్తలు, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఉన్నారు.

వారి మాటలు నమ్మొద్దు..

పూడూరు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ ఆశాభావం వ్యక్తంచేశారు. పూడూరు మండలం మీర్జాపూర్‌లో ఇంటింటికీ గ్యారంటీ కార్డులను పంపిణీ చేసి, పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులకు గ్యారంటీ పథకాలు అర్హులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఇందులో నాయకులు అహమ్మద్,



మీర్జాపూర్‌లో పార్టీ పథకాలను వివరిస్తున్న నాయకులు

మక్బూల్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి సుభాష్, రాజు, నాయకులు ఉన్నారు.

అనాథలకు అండగా.. 'హరివిల్లు'

పేద విద్యార్థులకు సరుకులు పంపిణీ చేసిన దాతలు

కొడంగల్: దసరా, బతుకమ్మ, పెత్తరామాస (పెద్దల పండుగ)ను పురస్కరించుకొని అనాథ బాల బాలికలకు చేయూతనిచ్చామని తెలంగాణ విద్యావంతుల వేదిక, హరివిల్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం కొడంగల్ మండలం టేకుల్ కోడ్ గ్రామానికి చెందిన నలుగురు అనాథలకు విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, ఎంఈఓ రాంరెడ్డి, టీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన రాజు, గణేశ్, పూజ, శ్రావణిల తండ్రి పదేళ్ల క్రితం, తల్లి ఐదేళ్ల క్రితం చనిపోయారు. దీంతో వారు అనాథలుగా మారారు. అప్పటి నుంచి రవీందర్‌గౌడ్‌తో



దుస్తులు అందజేస్తున్న టీవీవీ సభ్యులు

పాటు కిసాన్‌బంధు సంస్థ సభ్యులు వారికి అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాము చేతనైన సహాయం చేస్తున్నామని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇందులో ఉపాధ్యాయులు గోపాల్, క్రాంతి, ఫౌండేషన్ సభ్యుడు మురహరి, అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో చతుర్మాస పూజలు



భజనలు చేస్తున్న సేవా సమితి సభ్యులు

కొడంగల్ రూరల్: ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రాత్రి చతుర్మాస పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గిరిజాపురం మహేశ్ నివాసంలో పార్వతీ పరమేశ్వరుల చిత్రపటాలకు పూజలు, భజనలు చేశారు. ఆషాఢ శుద్ధ ఏకాదశి వరకు ప్రతి గురువారం రాత్రి 9గంటల నుంచి 12గంటల వరకు భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా, దైవ ప్రార్థనలతో దేవ దేవున్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు మాట్లాడారు. ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటే మనసు ఉల్లాసంగా ఉంటుందని, తద్వారా ప్రశాంతత చేకూరుతుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

అధికార పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్: సుమారు 30మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేయాలని సూచించారు. ఇందులో ఎంపీపీ విజయకుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి ఉన్నారు.

నూనె గింజల సాగు మేలు

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్

షాబాద్: రైతులు నూనె గింజల సాగుపై దృష్టి సారించాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ సూచించారు. శుక్రవారం మండల పరిధి ముద్దెంగూడలో రైతులకు నూనె గింజల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్ల కుసుమ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. నూనె గింజల సాగును ప్రోత్సహించేందుకు భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్రనగర్ వారి సహకారంతో రైతులకు సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా కుసుమ సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణపై రైతులకు వివరించారు. రైతులకు ఐఎస్ఎఫ్ 764 రకం కుసుమ విత్తనాలు, విత్తనశుద్ధి కోసం ట్రైకోడెర్మ పంపిణీ చేశామని చెప్పారు. ఇందులో సంఘం చైర్మన్ లింగం, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, సర్పంచ్ జయమ్మ, మాజీ సర్పంచ్ భూపతిరాజు, సభ్యులు యాదవరెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రవీణ్, శంకరయ్య, రైతులు ఉన్నారు.

ఆర్టీసీ బంపర్ ఆఫర్

నిర్ణీత తేదీలో ప్రయాణించిన వారికి లక్కీడిప్ ద్వారా నగదు బహుమతి

తాండూరు టౌన్: విజయదశమిని పురస్కరించుకొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీడిప్ ద్వారా సంస్థ రూ.11లక్షల నగదును బహుమతిగా అందజేయనున్నట్లు సంస్థ బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఈ నెల 21వ తేదీ నుంచి 23 వరకు, తిరిగి 28 నుంచి 30వ తేదీ వరకు బస్సుల్లో ప్రయాణించిన వారు ఈ లక్కీ డ్రాకు అర్హులు కానున్నారు. టికెట్ వెనుక భాగంలో ఫోన్ నంబర్‌తో కూడిన పూర్తి వివరాలను రాసి తాండూరు, కొడంగల్ బస్టాండ్లలో పురుష, మహిళ ప్యాసింజర్లు వేర్వేరుగా ఏర్పాటు చేసిన బాక్సుల్లో వేయాలని సంస్థ సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా 110 మందికి రూ.10 వేల చొప్పున ఇవ్వనున్నట్లు తాండూరు డిపో మేనేజర్ సమత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సహాయం

దోమ: బొంపల్లి గ్రామానికి చెందిన దూదేకుల జహంగీర్ సాబ్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా.. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇందులో బొంపల్లి ఎంపీటీసీ రాములు, ఉపసర్పంచ్ రఫీక్ పాష, మాజీ సర్పంచ్ రాములు, నేతలు అంతిరెడ్డి, షఫీ, పవన్ యాదవ్, వెంకటేశ్, గుడిసె రాములు, బాల్‌రాజ్, కలీంఖాన్ ఉన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

బొంరాస్‌పేట: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అనుమతి లేకుండా పోస్టర్లు వేయరాదని పోలీసులు చెప్పారు. మండల పరిధి రేగడిమైలారంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గోడలపై పార్టీలు, అభ్యర్థుల పోస్టర్లు అంటించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో తహసీల్దారు వెంకటేశ్, ఎంపీడీఓ పాండునాయక్, పోలీసులు ఉన్నారు.

తండాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయండి..

దోమ: నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటైన తండాల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గిరిజన తండాలు జీపీలుగా కొనసాగుతున్నాయని, ఓటు వేయాలంటే రెండుమూడు కిలో మీటర్లు వెళ్లి వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దూర భారం కావడంతో వికలాంగులు, వృద్ధులు ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల అధికారులు దృష్టి సారించి తండాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి, హక్కు వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు.

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు





వేంకటేశ్వర స్వామి దేవాలయం, (ఇన్‌సెట్‌లో) ఆలయంలో కొలువుదీరిన శ్రీవారు

- ముస్తాబైన వేంకటేశ్వరుడి ఆలయం
- ఏర్పాట్లు ముమ్మరం చేసిన నిర్వాహకులు

అనంతగిరి: రేపటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుంచి ఉత్సవాలు జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి ప్రతినిధులు తెలిపారు. వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం 8గంటలకు ధ్వజారోహనంతో ప్రారంభమై.. 23న ముగియనున్నాయి. నిత్యం ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు మహాభిషేకం, 7 గంటలకు నైవేద్యం, మంగళహారతి, 8 గంటలకు అర్చనలు, స్వామి వారి దర్శనం ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. 10 గంటలకు శ్రీవారి కల్యాణం, మధ్యాహ్నం 12.30 గంటలకు నైవేద్యం, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. ఒంటి గంటకు మహా ప్రసాదం, సాయంత్రం 4గంటలకు శ్రీ విష్ణు లలితా సహస్రనామ పారాయణం, 5 గంటలకు భజన(మహిళలచే) కార్యక్రమం, 6 గంటలకు శ్రీవారి వాహన సేవ, ఊరేగింపు, 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

వాహన సేవ..

ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు జరిగే వాహన సేవల్లో భాగంగా స్వామివారిని ఆదివారం శేషవాహనం, సోమవారం చంద్రప్రభ వాహనం, మంగళవారం హంస వాహనం, బుధవారం హనుమద్వాహనం, గురువారం సింహ వాహనం, శుక్రవారం తెప్పోత్సవం, శనివారం రథోత్సవం, ఆదివారం సూర్యప్రభ, గరుడ వాహన సేవ ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. సోమవారం శమీ పూజ, చక్రస్నానం, ధ్వజారోహనంతో ఉత్సవాలు ముగుస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండలి అధ్యక్షుడు పగిడాల లక్ష్మినారాయణ కోరారు.

బీఆర్‌ఎస్‌కు కొండల్‌రెడ్డి అనుచరుల గుడ్‌బై



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రామేశ్వర్ తదితరులు

మర్పల్లి: బీఆర్‌ఎస్ పార్టీ అభ్యున్నతికి, ఎమ్మెల్యే ఆనంద్ కొరకు అహర్నిశలు పాటుపడిన కొండల్‌రెడ్డిని ఎమ్మెల్యే పట్టించుకోలేదని, అందుకే ఆయన పార్టీ నుంచి తప్పుకున్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు మదుగుల రామేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో రామేశ్వర్‌తో పాటు సహకార సంఘం చైర్మన్ సనగారి ప్రవీణ్ రెడ్డిలు మాట్లాడారు. 2014, 2018 రెండు పర్యాయాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల గెలుపుకోసం గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ సనగారి కొండల్‌రెడ్డి ఎంతగానో కృషి చేశారని, ఇంత చేసిన ఆయన్ను ఎమ్మెల్యే చిన్నచూపు చూశారని ఆరోపించారు. అందుకే కొండల్‌రెడ్డి.. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారని, మద్దతుగా ఆయన అనుచరులం తప్పుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కొండల్‌రెడ్డి సమక్షంలో త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తపస్ సంఘం నాయకులు

కొడంగల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం బొంరాస్‌పేట మండల అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కోస్గి పట్టణంలో జరిగిన నారాయణపేట జిల్లా తపస్ ఉపాధ్యాయ సంఘం సమావేశంలో కొడంగల్, దుద్యాల, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు మాట్లాడారు. ప్రస్తుత పాలకులు ఉపాధ్యాయుల సమస్యలు విస్మరించారని ఆరోపించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు బాకారం మల్లయ్య, బాల్‌రాజ్, క్రాంతికుమార్, పృథ్వి, రమేశ్, శ్రీకాంత్, మొగులప్ప ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

కేంద్ర పథకాలను వివరించండి



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌కుమార్

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నేతలు విస్తృత ప్రచారం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్‌లో బీజేపీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం కేంద్రం పనిచేస్తుందన్నారు. మోదీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 16 నుంచి బూత్ స్థాయి నుంచి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, బాబయ్య, చెంది మహేందర్‌రెడ్డి, నర్సింహగౌడ్, కమ్మరి భూపాలాచారి, కక్కునూరి వెంకటేష్‌గుప్తా పాల్గొన్నారు.

బతుకమ్మ సందడి

కొడంగల్ రూరల్: బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు కదలిక సాహిత్య పరిషత్ ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ శివారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థినులు బతుకమ్మ సంబురం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఇందులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానం, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



కొడంగల్ రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

క్లుప్తంగా

16న ఉచిత కంటి వైద్య శిబిరం

కొడంగల్: ఈనెల 16న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆప్తాల్మిక్ అసిస్టెంట్ హరినాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నట్లు వెల్లడించారు. కంటి సమస్యలు ఉన్నవారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే శిబిరంలో పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఆధార్‌కార్డు జిరాక్స్‌ను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.

కక్ష సాధింపుతోనే తప్పుకొంటున్నా..



ధారూరు: ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు, ఉద్యమ నాయకుడు పట్లోళ్ల బసప్ప శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికారాబాద్ ఎమ్మెల్యే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందుకే పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు బసప్ప పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెయ్య



బంట్వారం: బీఆర్‌ఎస్ కోట్‌పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్కల బందెయ్య నియమితులయ్యారు. ఆత్మీయ పలకరింపులో భాగంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి.. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెయ్యను నియమిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓగులపూర్ రాములు కొనసాగుతుండగా.. మరో ప్రెసిడెంట్‌ను ఎమ్మెల్యే నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఇద్దరు కలిసి కట్టుగా పని చేసి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

షాబాద్ సీఐ యాదయ్యగౌడ్



షాబాద్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని షాబాద్ సీఐ యాదయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం పీఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. ఓటీపీ ఎవరు అడిగినా చెప్పవద్దన్నారు. బహుమతి లేదా లాటరీ వచ్చిందని మొదట కొంత మొత్తం డబ్బు చెల్లించాలని కోరితే.. ట్రాన్స్‌ఫర్ చేయవద్దన్నారు. బ్యాంక్ కేవీసీ అప్‌డేట్ కోసం ఎనీడెస్క్ యాప్ వేసుకోవాలని సూచిస్తే వాటిపై స్పందించవద్దన్నారు. ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు, మీరు సెలెక్ట్ అయ్యారని చెప్పి ముందుగా ఫార్మాలిటీస్ కోసం డబ్బులు కట్టాలని అడిగితే అది మోసమని తెలుసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో మీ డబ్బు పెట్టుబడిగా పెడితే తక్కువ సమయంలోనే రెండింతలు, మూడింతలు అవుతాయని చెబుతుండే వారిని నమ్మొద్దని చెప్పారు. అపరిచిత వ్యక్తులు పంపిన క్యూర్ స్కాన్ చేయడమంటే డబ్బులు మీ ఖాతాలో నుంచి పంపడం, అంతేగాని డబ్బులు మీ ఖాతాలోకి రావడం కాదన్నారు. ఫొటోలను వీడియోలను రికార్డ్ చేస్తారు వాటిని నగ్నంగా మార్ఫింగ్ చేసి మీ స్నేహితులకి, బంధువులకి పంపిస్తామని చెప్పి డబ్బులకోసం బెదిరిస్తారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలన్నారు.

మోసం చేసేందుకే శంకుస్థాపనలు

బీజేపీ మండల అధ్యక్షుడు

కేశంపేట: బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు ఎన్నికల కోడ్ వస్తుందనే ఉద్దేశంతోనే గ్రామాల్లో శంకుస్థాపనలు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని సంగెం గ్రామంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పదేళ్లుగా పట్టించుకోని నాయకులు, ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా పార్టీ గెలుపును ఆపలేరన్నారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, చందు, జంగయ్య, ఆంజనేయులు, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

'కమలం' గూటికి కాంగ్రెస్ శ్రేణులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం మల్కాపహాడ్, దేవులనాయక్ తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీజేపీలో చేరారని ఆ పార్టీ గిరిజన మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు విఠల్‌నాయక్ తెలిపారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారికి పార్టీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలపై విశ్వాసం కోల్పోయే బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని దోచిన ప్రభుత్వం

- పథకాల పేరిట మభ్యపెడుతున్న బీఆర్‌ఎస్
- నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ చెలగాటం
- హస్తంతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం
- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు



పరిగి: పథకాలను వివరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పరిగి/ధారూరు/కుల్కచర/బొంరాస్‌పేట: 'బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలను నిలువునా దోపిడీ చేసింది. లబ్ధిదారులకు కాకుండా.. గులాబీ నేతలకు ఉపయోగపడే స్కీంలు అమలులోకి తెచ్చింది. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని.. సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారు. జనానికి మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న ఆయన్ను.. గద్దె దించే రోజులు ఇంకా ఎంతో దూరంలో లేవు' అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హస్తం నేతలు పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలకు గ్యారంటీ పథకాల గురించి వివరించారు.

ధారూరులో..

కాంగ్రెస్.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని, బీఆర్‌ఎస్ ప్రభుత్వంలా చెప్పేదొకటి, చేసేదొకటి కాదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి ఆరోపించారు. ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా హస్తం నాయకులు గ్యారంటీ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలయ్యాయని విమర్శించారు. నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ చెలగాటం ఆడారని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర నిరాశలో ఉన్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అవినీతి వలనే గ్రూప్ 1 నుంచి 4 వరకు రద్దయ్యే పరిస్థితి నెలకొందన్నారు. రైతుబంధు ఆశ చూపి ఉచిత విత్తనాలు, సాగు పనిముట్ల రాయితీకి మంగళం పాడి, రైతులను మోసం చేసిందన్నారు. ఇందులో నాగారం సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు అనంతయ్య తదితరులు ఉన్నారు.

పరిగిలో..

కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వస్తుందని పీసీసీ సభ్యుడు రితిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. పరిగి మండలం నస్కల్ గ్రామంలో.. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డుల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి మాట్లాడారు. నేటికీ ఎక్కడ చూసినా కాంగ్రెస్ చేసిన అభివృద్ధే కనిపిస్తుందని, ప్రజలు హస్తం పార్టీ అధికారాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు తౌర్యానాయక్, నాయకులు శ్రీధర్, మాధవరెడ్డి, ఆనందం, రత్నం తదితరులు ఉన్నారు.



ధారూరు: నాగారంలో గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి తదితరులు

కుల్కచర్లలో..

అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికీ అమలు చేస్తామని ఆ పార్టీ నాయకులు చెప్పారు. ఇంటింటికీ కాంగ్రెస్‌లో భాగంగా కుల్కచర్ల మండల పరిధి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇందులో నాయకులు రాంచంద్రయ్య, రాంరెడ్డి, వెంకటేశ్, జావీద్, అంజి, యాదయ్య, కృష్ణయ్య, కేశవులు ఉన్నారు.

బొంరాస్‌పేటలో..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 'ఆరు గ్యారంటీ కార్డులు' సాధ్యమని కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్ అన్నారు. బొంరాస్‌పేట మండలం ఏర్పుమళ్లలో ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ ప్రకటించిన పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఇందులో పార్టీ మండల నాయకులు అంజిల్‌రెడ్డి, జయకృష్ణ, నర్సింహులు నాయుడు, రాజేశ్‌రెడ్డి, మల్లేశ్, కిష్టప్ప, కార్యకర్తలు, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఉన్నారు.

వారి మాటలు నమ్మొద్దు..

పూడూరు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ ఆశాభావం వ్యక్తంచేశారు. పూడూరు మండలం మీర్జాపూర్‌లో ఇంటింటికీ గ్యారంటీ కార్డులను పంపిణీ చేసి, పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులకు గ్యారంటీ పథకాలు అర్హులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఇందులో నాయకులు అహమ్మద్, మక్బూల్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి సుభాష్, రాజు, నాయకులు ఉన్నారు.



మీర్జాపూర్‌లో పార్టీ పథకాలను వివరిస్తున్న నాయకులు

అనాథలకు అండగా.. 'హరివిల్లు'

పేద విద్యార్థులకు సరుకులు పంపిణీ చేసిన దాతలు

కొడంగల్: దసరా, బతుకమ్మ, పెత్తరామాస (పెద్దల పండుగ)ను పురస్కరించుకొని అనాథ బాల బాలికలకు చేయూతనిచ్చామని తెలంగాణ విద్యావంతుల వేదిక, హరివిల్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం కొడంగల్ మండలం టేకుల్ కోడ్ గ్రామానికి చెందిన నలుగురు అనాథలకు విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, ఎంఈఓ రాంరెడ్డి, టీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన రాజు, గణేశ్, పూజ, శ్రావణిల తండ్రి పదేళ్ల క్రితం, తల్లి ఐదేళ్ల క్రితం చనిపోయారు. దీంతో వారు అనాథలుగా మారారు. అప్పటి నుంచి రవీందర్‌గౌడ్‌తో పాటు కిసాన్‌బంధు సంస్థ సభ్యులు వారికి అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాము చేతనైన సహాయం చేస్తున్నామని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇందులో ఉపాధ్యాయులు గోపాల్, క్రాంతి, ఫౌండేషన్ సభ్యుడు మురహరి, అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.



దుస్తులు అందజేస్తున్న టీవీవీ సభ్యులు

భక్తిశ్రద్ధలతో చతుర్మాస పూజలు



భజనలు చేస్తున్న సేవా సమితి సభ్యులు

కొడంగల్ రూరల్: ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రాత్రి చతుర్మాస పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గిరిజాపురం మహేశ్ నివాసంలో పార్వతీ పరమేశ్వరుల చిత్రపటాలకు పూజలు, భజనలు చేశారు. ఆషాఢ శుద్ధ ఏకాదశి వరకు ప్రతి గురువారం రాత్రి 9గంటల నుంచి 12గంటల వరకు భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా, దైవ ప్రార్థనలతో దేవ దేవున్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు మాట్లాడారు. ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటే మనసు ఉల్లాసంగా ఉంటుందని, తద్వారా ప్రశాంతత చేకూరుతుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

అధికార పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్: సుమారు 30మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేయాలని సూచించారు. ఇందులో ఎంపీపీ విజయకుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి ఉన్నారు.

నూనె గింజల సాగు మేలు

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్

షాబాద్: రైతులు నూనె గింజల సాగుపై దృష్టి సారించాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ సూచించారు. శుక్రవారం మండల పరిధి ముద్దెంగూడలో రైతులకు నూనె గింజల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్ల కుసుమ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. నూనె గింజల సాగును ప్రోత్సహించేందుకు భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్రనగర్ వారి సహకారంతో రైతులకు సుగుణమాల రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా కుసుమ సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణపై రైతులకు వివరించారు. రైతులకు ఐఎస్‌ఎఫ్ 764 రకం కుసుమ విత్తనాలు, విత్తనశుద్ధి కోసం ట్రైకోడెర్మ పంపిణీ చేశామని చెప్పారు. ఇందులో సంఘం చైర్మన్ లింగం, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, సర్పంచ్ జయమ్మ, మాజీ సర్పంచ్ భూపతిరాజు, సభ్యులు యాదవరెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజయ్య, మల్లారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రవీణ్, శంకరయ్య, రైతులు ఉన్నారు.

ఆర్టీసీ బంపర్ ఆఫర్

నిర్ణీత తేదీలో ప్రయాణించిన వారికి లక్కీడిప్ ద్వారా నగదు బహుమతి

తాండూరు టౌన్: విజయదశమిని పురస్కరించుకొని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీడిప్ ద్వారా సంస్థ రూ.11లక్షల నగదును బహుమతిగా అందజేయనున్నట్లు సంస్థ బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఈ నెల 21వ తేదీ నుంచి 23 వరకు, తిరిగి 28 నుంచి 30వ తేదీ వరకు బస్సుల్లో ప్రయాణించిన వారు ఈ లక్కీ డ్రాకు అర్హులు కానున్నారు. టికెట్ వెనుక భాగంలో ఫోన్ నంబర్‌తో కూడిన పూర్తి వివరాలను రాసి తాండూరు, కొడంగల్ బస్టాండ్లలో పురుష, మహిళ ప్యాసింజర్లు వేర్వేరుగా ఏర్పాటు చేసిన బాక్సుల్లో వేయాలని సంస్థ సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా 110 మందికి రూ.10 వేల చొప్పున ఇవ్వనున్నట్లు తాండూరు డిపో మేనేజర్ సమత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సహాయం

దోమ: బొంపల్లి గ్రామానికి చెందిన దూదేకుల జహంగీర్ సాబ్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా.. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇందులో బొంపల్లి ఎంపీటీసీ రాములు, ఉపసర్పంచ్ రఫిక్ పాష, మాజీ సర్పంచ్ రాములు, నేతలు అంతిరెడ్డి, షఫీ, పవన్ యాదవ్, వెంకటేశ్, గుడిసె రాములు, బాల్‌రాజ్, కలీంఖాన్ ఉన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

బొంరాస్‌పేట: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అనుమతి లేకుండా పోస్టర్లు వేయరాదని పోలీసులు చెప్పారు. మండల పరిధి రేగడిమైలారంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గోడలపై పార్టీలు, అభ్యర్థుల పోస్టర్లు అంతికించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో తహసీల్దారు వెంకటేశ్, ఎంపీడీఓ పాండునాయక్, పోలీసులు ఉన్నారు.

తండాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయండి..

దోమ: నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటైన తండాల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గిరిజన తండాలు జీపీలుగా కొనసాగుతున్నాయని, ఓటు వేయాలంటే రెండుమూడు కిలో మీటర్లు వెళ్లి వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దూరభారం కావడంతో వికలాంగులు, వృద్ధులు ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల అధికారులు దృష్టి సారించి తండాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి, హక్కు వినియోగించుకునేలా కృషి చేయాలని కోరారు.

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు





వేంకటేశ్వర స్వామి దేవాలయం, (ఇన్‌సెట్‌లో) ఆలయంలో కొలువుదీరిన శ్రీవారు

- ముస్తాబైన వేంకటేశ్వరుడి ఆలయం
- ఏర్పాట్లు ముమ్మరం చేసిన నిర్వాహకులు

అనంతగిరి: రేపటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుంచి ఉత్సవాలు జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి ప్రతినిధులు తెలిపారు. వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం 8గంటలకు ధ్వజారోహనంతో ప్రారంభమై.. 23న ముగియనున్నాయి. నిత్యం ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు మహాభిషేకం, 7 గంటలకు నైవేద్యం, మంగళహారతి, 8 గంటలకు అర్చనలు, స్వామి వారి దర్శనం ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. 10 గంటలకు శ్రీవారి కల్యాణం, మధ్యాహ్నం 12.30 గంటలకు నైవేద్యం, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. ఒంటి గంటకు మహా ప్రసాదం, సాయంత్రం 4గంటలకు శ్రీ విష్ణు లలితా సహస్రనామ పారాయణం, 5 గంటలకు భజన(మహిళలచే) కార్యక్రమం, 6 గంటలకు శ్రీవారి వాహన సేవ, ఊరేగింపు, 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

వాహన సేవ..

ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు జరిగే వాహన సేవల్లో భాగంగా స్వామివారిని ఆదివారం శేషవాహనం, సోమవారం చంద్రప్రభ వాహనం, మంగళవారం హంస వాహనం, బుధవారం హనుమద్వాహనం, గురువారం సింహ వాహనం, శుక్రవారం తెప్పోత్సవం, శనివారం రథోత్సవం, ఆదివారం సూర్యప్రభ, గరుడ వాహన సేవ ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. సోమవారం శమీ పూజ, చక్రస్నానం, ధ్వజారోహనంతో ఉత్సవాలు ముగుస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండలి అధ్యక్షుడు పగిడాల లక్ష్మీనారాయణ కోరారు.

బీఆర్‌ఎస్‌కు కొండల్‌రెడ్డి అనుచరుల గుడ్‌బై



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు రామేశ్వర్ తదితరులు

మర్పల్లి: బీఆర్‌ఎస్ పార్టీ అభ్యున్నతికి, ఎమ్మెల్యే ఆనంద్ కొరకు అహర్నిశలు పాటుపడిన కొండల్ రెడ్డిని ఎమ్మెల్యే పట్టించుకోలేదని, అందుకే ఆయన పార్టీ నుంచి తప్పుకున్నారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు మదుగుల రామేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో రామేశ్వర్‌తో పాటు సహకార సంఘం చైర్మన్ ననగారి ప్రవీణ్ రెడ్డిలు మాట్లాడారు. 2014, 2018 రెండు పర్యాయాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల గెలుపుకోసం గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ ననగారి కొండల్‌రెడ్డి ఎంతగానో కృషి చేశారని, ఇంత చేసిన ఆయన్ను ఎమ్మెల్యే చిన్నచూపు చూశారని ఆరోపించారు. అందుకే కొండల్‌రెడ్డి.. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారని, మద్దతుగా ఆయన అనుచరులం తప్పుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కొండల్ రెడ్డి సమక్షంలో త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తపస్ సంఘం నాయకులు

కొడంగల్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం బొంరాస్‌పేట మండల అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కోస్గి పట్టణంలో జరిగిన నారాయణపేట జిల్లా తపస్ ఉపాధ్యాయ సంఘం సమావేశంలో కొడంగల్, దుద్యాల, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు మాట్లాడారు. ప్రస్తుత పాలకులు ఉపాధ్యాయుల సమస్యలు విస్మరించారని ఆరోపించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు బాకారం మల్లయ్య, బాల్‌రాజ్, క్రాంతికుమార్, పృథ్వి, రమేష్, శ్రీకాంత్, మొగులప్ప ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

కేంద్ర పథకాలను వివరించండి

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నేతలు విస్తృత ప్రచారం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్‌లో బీజేపీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం కేంద్రం పనిచేస్తుందన్నారు. మోదీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 16 నుంచి బూత్ స్థాయి నుంచి ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, బాబయ్య, చెంది మహేందర్‌రెడ్డి, నర్సింహగౌడ్, కమ్మరి భూపాలాచారి, కక్కునూరి వెంకటేష్‌గుప్తా పాల్గొన్నారు.

బతుకమ్మ సందడి

కొడంగల్ రూరల్: బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు కదలిక సాహిత్య పరిషత్ ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ శివారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థినులు బతుకమ్మ సంబురం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఇందులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానం, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



కొడంగల్ రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు